# నాణ్యతా ప్రమాణములు

ప్రతి దేశానికి, దేశంలోని ప్రతి పరిశ్రమకు దాని మనుగడకు నాణ్యతా ప్రామాణికము చాలా ప్రాధాన్యత కలిగియున్నది. నాణ్యత లేని సరుకు తయారుదారునికి నష్టదాయకమే కాక ఆ పరిశ్రమకు కష్టకాలము కూడా అందువలననే మన దేశము నాణ్యతకు ప్రామాణికముగా ISI గుర్తును ముద్రించి దాని యొక్క నాణ్యతను తెలియజేయుట వలన ఆ వస్తువుకు మార్కెట్‌లో విశ్వసనీయత పెరిగి గిరాకి వచ్చును. గిరాకీ పెరుగుట వలన మంచి ధర వచ్చుటయే కాక పరిశ్రమ ప్రగతి పధములో ముందుకు సాగుటకు అవకాశము కలుగును. దాని వలన పరిశ్రమ పది కాలాల పాటు మనుగడ సాధించుటయే కాక పదిమందికి జీవనోపాధి కల్పించుటకు అవకాశము కలుగును. అందువలన దేశము పారిశ్రామిక ప్రగతిని సాధించుటకు దోహదపడును.

అందులో ముఖ్యముగా మన నౌకానిర్మాణం పరిశ్రమ అనగా హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ 1942 సం॥లో స్థాపించబడినది. ఇది మన దేశములో గల అన్ని నౌకా నిర్మాణ సంస్థల కంటే మిక్కిలి పురాతనమైనది, విశ్వసనీయత కలిగినది. అందువలనే మన నౌకలకు మంచి గిరాకీ కలిగి యున్నది. మనము ప్రత్యేకమైన గుర్తింపబడిన క్వాలిటీ పోలసీ కలిగి యున్నాము అదే ISO 9001–2008 ప్రమాణము పొందుట వలన నౌకా నిర్మాణ రంగములో మనకంటూ ఒక ప్రత్యేకత కలిగి, తద్వారా నౌకల యాజమాన్యాలను ఆకర్షిస్తూ వారి మన్ననలను పొందగలుగుచున్నాము. తద్వారా ప్రభుత్వానికి ఆదాయము ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, మరింత ఉపాధి అవకాశాలు కల్పించుతూ పారిశ్రామిక ప్రగతిలో తనదైన శైలిలో దేశ పురోభివృద్ధిలో భాగస్వామ్యము కలిగియున్నది.

భారతదేశంలో ఉన్న అన్ని షిప్‌యార్డుల కంటే మనము నాణ్యతలో అగ్రగామిగా ఉండడం వలననే మనకు రక్షణ రంగము నుండి అనేకమైన ఆర్డర్లు నామినేషన్ ద్వారానే కాకుండా అంతర్జాతీయ పోటీ వలన కూడా సంపాదించితిమి. గత చరిత్ర పూర్వానుభవము కలిగి నాణ్యమైన నౌకలు తయారు చేయుట వలన మన కీర్తి ఖండాంతరాలకు వ్యాపించి మన దేశ పురోభివృద్ధికి, ఆర్థిక స్థావలంబనకు విదేశీ మారక ద్రవ్యము సంపాదించుటకు దోహదపడుతుంది. పరిశ్రమల చుట్టుప్రక్కల మరిన్ని అనుబంధ పరిశ్రమలు నెలకొల్పుటకు తద్వారా మరింత మందికి ఉద్యోగావకాశములు కల్పించుటకు నాణ్యత ద్వారానే సాధ్యమౌతుంది.

నాణ్యతా ప్రామాణికము పాటించని ఏ పరిశ్రమ కూడా ఈ పోటీ ప్రపంచంలో నిలబడుట అసాధ్యము కనుక మనము రాజీలేని నాణ్యత విధానము పాటించి వినియోగదారుల మన్ననలు పొందుటకు నిరంతర కృషి చేద్దాం. నాణ్యమైన పని పనివలన రద్దు (Scrab) తగ్గుముఖము పడుతుంది. ఇది గమనించిన మన యాజమాన్యము బలమైన నాణ్యత విభాగాన్ని అభివృద్ధిపరచి నిరంతర పర్యవేక్షణయే ఆయుధముగా ప్రగతి పథములో నడుస్తున్నది. ఇది గమనించిన ప్రతి ఉద్యోగి తమ తమ బాధ్యతలను గుర్తెరిగి పరిశ్రమ అభివృద్ధికి పాటుపడుచు పారిశ్రామిక అభివృద్ధిలో మన వంతు క్రియాశీలక పాత్ర పోషించుటకు ప్రతిజ్ఞ చేద్దాం.

ఇట్లు

భవదీయుడు

**భీమపల్లి వెంకయ్య** 20–03–2014.

D.M. (P.P.C.)

# IMPORTANCE OF QUALITY IN SHIP BUILDING

పువ్వుకు పరిమళం, సంగీతానికి శ్రావ్యత, దృశ్యానికి అందం, మనిషికి నైపుణ్యత ఎంత ముఖ్యమో సంస్థకు మంచి "నాణ్యతా విభాగం" అంతే ముఖ్యము. అందుకే "నాణ్యతతో కూడిన పని ప్రగతికి తరగని గని" అంటారు. వస్తువు, వ్యక్తి, పని వీటి మనుగడకు నాణ్యతే ఆధారం. నాణ్యత లేని పని ఉప్పులేని కూరవంటిది.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం ఒకటి. ముఖ్యంగా నౌకా నిర్మాణంలో ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ అభివృద్ధి పథాన ప్రయణిస్తూ యున్నది. భారతదేశంలో మొదటి నౌకా నిర్మాణ కేంద్రం మన హిందుస్థాన్ షిప్‌యార్డ్. సుమారు 46 హెక్టారులో తూర్పుతీర ప్రాంతంలో 1941 సం॥ డా॥ బాబూ రాజేంద్రప్రసాద్ గారి శంకుస్థాపనతో ఈ సంస్థ ప్రారంభించడమైనది. సుమారు 70 సం॥ సుదీర్ఘ చరిత్ర కలిగిన సంస్థ రవాణా నౌకా నిర్మాణంలో ఎంతో ప్రగతి సాధించి నేడు యుద్ధ నౌకల నిర్మాణానికి సన్నద్ధమౌతుంది.

ఈ సంస్థ నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రపంచ దేశాలకు ధీటుగా నిలువగల్గుతున్నది. అంచెలంచెలుగా ఎన్నో వసతులు సమకూర్చుకొని సుమారు 1900 రకరకాల నౌకలకు రిపేరు చేసిన ఘనత మన సంస్థది. అత్యంత ప్రతిస్ఠాకరమైన INS Wagli submare రిపేరు చేసి Indian Navy కి అందించింది. ఈ క్రమంలో నాణ్యతకు పెద్ద పీట వేసే సంస్థగా గుర్తింపు సాధించింది. భారతదేశ నౌక నిర్మాణ కేంద్రాలలో నాణ్యతా ప్రమాణాలకు కొలబద్దగా వ్యవహరించే ISO 9001 నాణ్యతా సర్టిఫికేట్‌ను సాధించిన మొదటి సంస్థ మన హిందుస్థాన్ షిప్‌యార్డ్ ఇదే మన నాణ్యతకు గీటురాయిగా భావించవచ్చు. మన సంస్థలో తయారైన నౌక రాతిని ఢీకొని ప్రమాదానికి గురైనపుడు Shell Plate వెల్డింగు చెక్కు చెదరకపోవడం మన నాణ్యతను ప్రపంచ దేశాలు కొనియాడాయి. మనం తయారు చేసిన Drill Ship (సాగర్ భూషన్) సుమారు పాతిక సంవత్సరాల నుండి నిర్విరామంగా ONGC కి సేవలందిస్తుంటే అదే సమయంలో Japan తయారు చేసిన Drill Ship ను నిర్వీర్యం చేయడం మన నాణ్యతకు గొప్ప నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

నాణ్యతా ప్రమాణాలను నిర్దిష్ఠంగా అమలు చేయుటకు మన సంస్థలో రెండు విభాగాలున్నాయి. Quality Assurance విభాగం ISO 9001–2008 కి అనుగుణంగా నౌక నిర్మాణంలో నాణ్యతను పాటింపచేసి వాటికి అవసరమైన అనుమతి పత్రాలను ఆయా ప్రభుత్వ సంస్థల నుండి పొందుటలో కీలక పాత్ర వహిస్తుంది. రెండవ విభాగం Quality Control యార్డులో జరుగుతున్న అన్ని విభాగాల పనులకు నాణ్యత ప్రమాణాలు పాటింపచేసి వినియోగదారుల ప్రశంసలు పొందుటలో వీరిపాత్ర కీలకం.

నాణ్యతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యత దిశగా 2013–14 సం॥ము "Year of Quality" గా నిర్ణయించి ఎన్నో కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తున్నారు. ముఖ్యంగా Shop floor meetings, Work shops, Compitition, Slogans నిర్వర్తించి ఆయా విభాగాల పోటీలో గెలుపొందిన కార్మికులకు బహుమతులనిచ్చి ప్రోత్సహిస్తున్నారు. నాటి నుండి నేటి వరకు నాణ్యతను సాధించటంలో ఎక్కువ రాజీ లేకుండా మన నౌక నిర్మాణ సంస్థ అత్యంత ఉన్నత స్థానంలో నిలవడం మనకు గర్వకారణం.

భారతదేశ అభివృద్ధి పదంలో కీలక పాత్ర పోషిస్తున్న నౌక నిర్మాణ కేంద్రాలలో మన సంస్థ ముఖ్య స్థానాన్ని అలంకరిస్తుంది. ముఖ్యంగా రాబోయే రోజులలో దేశ రక్షణకు విభిన్న, విశేష సాంకేతిక నౌకలను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి హిందుస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం ఉన్నత శిఖరాగ్రాన్ని అదిరోహించి జాతీయ ప్రగతి పతాకాన్ని వినువీధులలో ఎగురవేస్తుందని ఆశిద్దాం.

అభినందనలతో.,


ఇట్లు

**వి.ఉమా మహేశ్వరరావు** (సూపర్‌వైజర్)

పి.పి. & పి.ఎమ్. డిపా॥

సెల్ : 9000820212.